దేశకాలపరిస్థితులకు మారనటువంటిది ఏదో అదే ఆత్మతత్త్వము. అదే నేను. అహం అహం పేరుకాదు. అహం రూపం కాదు. స్థూలసూక్ష్మ కారణములు మారునప్పటికిని నేను అనేది మారలేదు ఏది మారలేదో ఏకాలమునకుగాని దేశకాల పరిస్థితుల ప్రభావమునకు మారనిది యేదో అదే ఆత్మతత్త్వము. అదే నేను అహం. అహం పేరు కాదు. రూపము కాదు. అహం శబ్దము కనుక భగవంతుడు.

శబ్దబ్రహ్మమయి చరాచరమయి జ్యోతిర్మయి వాఙ్మయి
నిత్యానందమయి పరాత్పరమయి మాయామయి శ్రీమయి.

మొదటిది శబ్దము. శబ్దమే భగవత్ తత్త్వము. శబ్దబ్రహ్మమయి. వేదము శబ్దస్వరూపమే. ఇది శబ్దమే గాని రూపముగాని నామముగాని కాదు. ఇది దివ్యత్వము. ఇపుడు యీ నేను అనేది ఎక్కడ వుంది? 'ఏకోవసి సర్వభూతాంతరాత్మ' నేను సర్వభూతములందు వుంటున్నాను. ఎట్లా వుంది. ఎవరు అనిల్ కుమార్ అని ప్రశ్న వేశాను. ఇతను నేను అంటాడు. ఎవరు నరసింహమూర్తి అని అడుగుతే అక్కడ నేను అంటాడు షా ఎవరు అని అడుగుతే షా నేను అంటాడు. అనిల్ కుమార్, నరసింహమూర్తి, షా రూపనామములు వేరు వేరైనప్పటికి నా ప్రశ్నకు ఒకే సమాధనము వచ్చింది నేను నేను అని. కాబట్టి ఇది దేనిలో వుంది. అందరియందు వుంది. అనగా మార్పుచెందనిది సర్వులయందు సమత్వముగా వుండేది యేదో అదే ఆత్మతత్త్వము. ఆధ్యాత్మిక విషయాలు చక్కగా గుర్తించాలంటే యీ చిన్న మార్గమునే మనము అవలంబించాలి. నేను అనేది సర్వులందు వుంటున్నది. అదే 'ఈశావాస్యమిదం సర్వం' ఈశ్వర సర్వ భూతానాం'. అనగా యేమిటి? ఈశ్వరత్వ మనగా నిరంతరము మంగళకరముగా వుండేటువంటిది. అనగా యేమాత్రము మార్పులేదు. నిరంతరము మంగళకరముగానే వుంటుంది. ఒక చిన్న ఉదాహరణము తీసుకోండి. దీనికి కుక్క అని పేరు. కుక్క చచ్చి పోయినా కుక్కరూపము పోయిందిగాని కుక్కనామము వుంటున్నది. ఆ పేరు మాత్రం పోవటం లేదు. కుక్క పుట్టక పూర్వము పేరుంది, బ్రతికినప్పుడు ఆపేరు వుంది, నశించిన తరువాత ఆపేరు వుంది. ఈ శబ్దాన్ని తుడిచివేయటానికి ఎవరికి వీలుకాదు. అదియే శబ్దస్వరూపము. నేను అనేది ఒక పేరుకాదు. ఒక రూపం కాదు. ఈ I అనేది ఎక్కడనుండి వచ్చినది. I అనే దాని గురించి విచారిస్తే లోపల నాభి నుంచి ఆత్మతత్త్వ మునుండి I అని వస్తుంది.

ఒక చిన్న ఉదాహరణము. పోతన భాగవతమును ప్రారంభించినప్పుడు
పలికెడిది భాగవతమట
పలికించెడివాడు రామభద్రుండట నే

727019002

పతితిన భవహర మగునట

శ్లోక యీ పద్యము చాలు. సంపూర్ణ వేదాంతము యిమిడి వుంది. వాడు అనే పదమునకు సంస్కృతములో సః అని
నేను అనే పదమునకు సంస్కృతములో అహం అని. ఈ రెండూ చేరేటప్పటికి సోహం అయిపోయింది. సో-హం
నేను అదే. కనుక యీ చిన్న పదములో అదే నేను. నేను అదే. This and that. This అనేది body. That
అనేది ఆత్మ. That అనగా దూరంగా వుండేదానిని అంటారు. దగ్గరగా వుండే దానిని this అంటారు. దేనికి దగ్గ
ర దేనికి దూరము. senses దూరంగా వుండేది that. sensesకు దగ్గరగా వుండేది this. కనుక senses
కి near గా వుండేది కనుకనే యిది దేహము. యిదే భ్రాంతి. sensesకు దూరంగా వుండేటువంటిది కను
కనే that. ఈ దగ్గర దూరం అంటే ఏమిటి? అనగా మీ మనో భావములకు దూరము దగ్గరగా కనుపిస్తున్నా
యి. దీనినే వేదములో పల 'దూరాత్ దూరే అంతికే చ'. నీవు ఎంత దూరము అనుకుంటావో అంత దూరములో
వున్నాడు. ఎంత దగ్గర అనుకుంటావో అంత సమీపంగా వుంటాడు. దృష్టి ప్రేమమయంగా చేసుకుంటే సృష్టి
బ్రహ్మమయంగా మారిపోతుంది. ఎట్లా! యిప్పుడు చూడండి. నీవు blue glass నీ కంటికి వేసుకుంటే
జగత్తంతా blue గా కనుపిస్తుంది. మనము red colour glasses వేసుకుంటే ప్రపంచము red
colour గా కనుపిస్తుంది. మనము white colour వేసుకుంటే ప్రపంచము white గానే కనుపిస్తుం
ది. మనం దృష్టిని ప్రేమమయంగా మార్చుకుంటే సృష్టి అంతా బ్రహ్మమయంగా కనుపిస్తుంది.

(2) భగవంతుడు ప్రేమ స్వరూపుడు. Love is God. Live in Love. కనుకనే యీ బ్రహ్మమ
యమనేది దృష్టిలోనే వుంటున్నది. సృష్టిలో లేదు. మన సుఖముగాని, సంతోషముగాని, worries గాని ఎక్కడ
నుంచో వచ్చి మనలో చేరటం లేదు. What is the shape of worry అని విచారణ చేసుకుంటే it is
mental created worry. మనము మనస్సంటే యేమని విచారణ చెయ్యాలి. దీనికి ఒక చిన్న కథ
వున్నది. పిల్లలకు చెప్పాలి. ఒక marriage జరుగుతున్నది. bride, bridegroom పైడువారు వచ్చా
రక్కడికి. bride side న కొంతమంది బంధువులు వచ్చారు. బాలుని వైపు బాలిక వైపు బంధువులంతా
వచ్చారు. girl యింటిలో వారు boy లో వచ్చిన వారిని సరిగా చూచుకోవాలి. పెండ్లిండ్లలో ఇది మన భార
తీయ సంస్కృతి ప్రధాన లక్షణము. bridegroom party ని వారు చాలా respect చేస్తేనే వారు సరిగా
వుంటారు లేకపోతే వారికి జగడాలాడుతూ వుంటారు. పెండ్లికుమారుని పార్టీవారిని ఒక యింటిలో దింపారు.
పెండ్లికు వస్తే యింటినుంచి యిద్దరు ముగ్గురు వారికి భోజన సదుపాయములు చేయటము, వారికి అన్ని
యేర్పాట్లు చేయటము ఫలానా అప్పుడు రావాలి యీ విధంగా వినయ విధేయతలతో సేవ చేస్తున్నారు. ఇం
తలో యేమైందంటే ఒక వ్యక్తి అందులో ప్రవేశించాడు. పెండ్లికుమారుని వైపున పోతున్నాడు. ఏమిటండి! మరు
సకాలమునకు రావటం లేదు. మేము వండి పెట్టుకున్నాం. మేము ఎన్ని తూర్లు మిమ్మల్ని పిలవాలి అని వారివైపున

జబర్దస్తీ చేస్తున్నాడు. మరి పెండ్లి కూతురు వారిదగ్గరకు వస్తున్నాడు. ఏమిటండి! మీరు సరిగా మర్యాదలు చేయటం లేదు. మాకు సరియైన ఆహారము నందించటం లేదు అని వీరిని డబాయిస్తున్నాడు. ఈవిధంగా అటువైపున యిటువైపున డబాయించటం ప్రారంభించాడు. ఈ యిద్దరు కూడా ఏమనుకుంటున్నారు. పెండ్లికుమారుని పార్టీవాడేమోననుకొని వీరనుకుంటున్నారు. పెండికుమార్తె పార్టీ వారేమోనని వారనుకుంటున్నారు. ఈ విధంగా అనుకునేటప్పటికి వాని జబర్దస్త్ మరింత ఎక్కువైపోయింది. వాని అధికారము ఎక్కువై పోయేటప్పటికి యిరువురు కూడను ఎవరండి యితను ఎవరండి యితను అని విచారించటానికి ప్రయత్నించారు. ఎంక్వయిరీ చేయటానికి ప్రయత్నించేటప్పటికి వాడు మెత్తగా వెళ్ళిపోయాడు. ఏమిటంటే ప్రకృతి, పరమాత్మ యిద్దరి యొక్క marriage యిద్దరియొక్క చేరిక. ఈ ప్రకృతి వైపున ప్రజలంతా వున్నారు. పరమాత్ముని వైపున దేవతలంతా వున్నారు. కొంతసేపు దేవతల వైపున, కొంతసేపు ప్రజలవైపున తిరుగుతున్నాడు ఒక యజమాని. అతడే mind. ఒకమారి ప్రకృతి వైపు పోతుంది. ఒకమారి పరమాత్మ వైపు పోతుంది. దేవతలంతా ప్రకృతి సంబంధమైన వారని వారు భయంగా వున్నారు. ఇక పరమాత్మ వైపు నుండి వచ్చినాడని ప్రకృతి కూడను భయంగా వుంటున్నది. ఈ విధమైన చర్యలు అధికమయ్యే కొలది యీ ప్రకృతి పరమాత్మ యిద్దరూ ఏకమై ఎంక్వయిరీ ప్రారంభించారు. విచారణ చేసేటప్పటికి mind వెళ్ళిపోయింది. అంతర్థానమైంది. అదే అమనస్కమన్నారు.

మనస్సు ప్రకృతి వైపు లాగుతూ వుంటుంది ఖమ్మలను. సుఖముల ననుభవించాలి పెండ్లిచేసుకో, కుటుంబమును పెంచుకో పిల్లలను కను ఒకవేపున లాగుతూ వుంటుంది మైండ్. మరొకవైపున ఛే యిదంతా భ్రమ ఎంతకాలం యీసుఖము వుంటుంది. నాకు దైవత్వమే చాలు. దేవునిలో చేరాలి అని ఒక వైపు లాగుతుంది. ఒకవైపున అటు ఒకవైపున యిటు. యీ విధంగా పెండ్యులం మాదిరి కదలుతున్నాది దీనిని విచారిస్తే it is nothing. So mind is everything అని అనుకుంటున్నామో అది ఒకనాటికి nothing గా మారిపోతుంది. ఏ దైవత్వము nothing అని అనుకుంటున్నామో అది everything అయిపోతుంది. ఈ ప్రపంచములో యీ సౌఖ్యాలు, యీ ఆనందాలు, యీ భోగభాగ్యములు ముఖ్యముగాని దేవుని గురించి ఎందుకులే అని nothing గా అని అనుకుంటాము. ఆకలైనప్పుడు అన్నంకావాలి అంతేగాని దేవుడుంటే ఆకలి తీరుతుందా? నా బాధలనంతా ప్రకృతే నివారణ చేస్తుంది. ప్రకృతే నాకు ప్రధానము అని ఒక్కమారి యీ మనస్సు బాగా ముద్ర వేస్తుంది. భగవంతుని నమ్ముకుంటే నాకు అన్నము దొరకదా? అతనే అందరికి అన్నము నందించేవాడు. అతనే అన్నపూర్ణ స్వరూపుడు. అతనే సర్వులను రక్షకుడు. ఇంత జగత్తును రక్షించేవాడు నన్ను రక్షించడా? అలాంటి నమ్మకమును పెంపొందించుకో. నీకు ఆకలే లేకుండా పోతుంది. అందువల్లనే వ్యాసుడు చెప్పాడు.

పుస్తకముల్ పఠించి విని పూర్తిగ చూచితి సర్వశాస్త్రముల్.
విస్తృతమైన విద్యలు నేర్చితి నంచును గర్వములన
మస్త యుగంబు మోడ్చి పరమాత్మను భక్తితో కొల్వలేని యీ
ప్రస్తుత విద్యలన్నియు నేటికి నిరర్థకంబులు కద మానవా!

ఎన్ని చూచినప్పటికి ఎన్ని చదివినప్పటికిని కట్టకడపటికి మానసిక సంబంధమైన ఆకలి తీర్చేది యీ విద్యలు కావు.

కూసెడు పొట్ట నింపుకొన చిక్కులు బొందుచు కోటి విద్యలన్
పూనిక మీర నేర్చి పరిపూర్ణ సుఖంబును పొందలేక యీ
మానవ జాతి దుఃఖముల మగ్గగ నేటికి శ్రీపరాత్పరున్
ధ్యానము చేయు భక్తులకు దారిని చూపక యున్నె మానవా!

మన ప్రేమ పరమాత్మవైపు పోయినప్పుడే అది సహజ రూపము ధరిస్తుంది. చూశారా! వర్షబిందువులు నల్లటి భూమిలో పడినప్పుడు ఆ నీరంతా నల్లగా మారింది. యిసుకలో పడినప్పుడు ఒక్క క్షణములో ఇంకిపోతాయి. ఎఱ్ఱ రేగడి నేలలో పడినప్పుడు ఎఱ్ఱగా మారుతుంది. ముత్యపు చిప్పపైన పడినప్పుడు ముత్యములుగా వస్తాయి. ఒకే వర్షము ఒక్కొక్క దానిపైన పడినప్పుడు ఒక్కొక్క రూపాన్ని ధరిస్తుంది.

ముత్యపు చిప్ప అంటే ఏమిటి? అదే భగవంతుని స్వరూపము. సంసార మహా సాగరము లోపల మనము అనేక రకములైన సాధనలు చేసి ఆ పవిత్రమైన దివ్యమైన ముత్యాన్ని అందుకున్నాము. ఆ అందుకున్న ముత్యము తిరిగి జారి అందులో పడిపోకుండా చూచుకోవాలి. మీరా చెప్పింది. సముద్రములో వున్న ముత్యము మనకు లభించాలంటే ఎంత కష్టపడాలో యోచన చేయి. అట్టడుగుకు పోయి వెతికినప్పుడే ఆ ముత్యము మనకు లభ్యమవుతుంది. గట్టుపైన మనకు దొరికేది ముత్యపు చిప్పలే. ముత్యము చిక్కదు. ముత్యము సముద్రములోనే వుంటుంది. తమిళంలో నాయనంగారు చెప్పారు. అయ్యా! యీ సముద్రములోపల మునిగి ముత్యము తెచ్చుకున్నాను. శ్రీకృష్ణా! యీ ముత్యము తిరిగి సముద్రములో పడిపోకుండా కాపాడు అన్నాడు. నాకెవరు గతి లేదు. ఈ ముత్యము నీవు కాపాడాలి. నీవే నాగతి. నాపతి. నీవే నాసర్వస్వము. చిక్కిన దానిని జారవిడచుకోకుండా చూచుకోటమే మన గొప్ప సంపాదన.

ఆధ్యాత్మిక విద్యలో అన్ని విద్యలనే నదులు చేరిపోతున్నాయి. ఆధ్యాత్మిక విద్యయందే ఆణిముత్యము మనకు లభిస్తుంది. ఆధ్యాత్మికము ఎక్కడ లభిస్తుంది. ఆధ్యాత్మిక విద్య నిజమైన ప్రేమ తత్త్వమునందే లభిస్తుంది. నాదగ్గర విత్తనము వుంది. ఆ విత్తనము భూమిలో నాటినప్పుడే మొక్క, చెట్టై ఫలములు మనకందిస్తుంది. అట్లు కాకుండా టిన్నులో ఆ విత్తనమును పెడితే అది మొక్క కాదు. చెట్టు కాదు. ఫలము రాదు.

727019005

ఈ విధముగా యీ ప్రేమ అనే విత్తనమును హృదయమనే క్షేత్రములో నాటినప్పుడే అది ఆనందము, జ్ఞానము, వైరాగ్యము అనే ఫలములను అందిస్తుంది. అంతేగాని విత్తనమును టిన్నులో పెడితే అవి పాడైపోతాయి. education అనేది గ్రంథ పరిచయము కాదు. గ్రంథ పరిచయము ఎంతవరకు? Bookish knowledge is day and tomorrow. day after tomorrow allergy. అన్నారు. పరీక్షల కోసం చదువుతున్నారు. పరీక్షలయ్యేంత వరకే మెదడులో వుంటుంది. examination hall లో పోయి మెదడులో వున్నదంతా పేపర్లో కుమ్మరించి తిరిగి empty head తో తిరిగి వచ్చేస్తారు. మరి next week మీకేమి తెలియదు. చూశారా యీ విద్య. ఈ విద్య శాశ్వతమైనది కాదు. పరావిద్యయే నిజమైన విద్య. పరమాత్మ ప్రేమ తత్త్వమే నిజమైన విద్య.

భక్తి అనగా ప్రియముతో చేసిన స్నేహమన్నారు. Love కు మూడు qualities వున్నాయి. ఒకటి ఇచ్చుకోటమే గాని తిరిగి పుచ్చుకోవాలనే ఆశ రాదు. రెండవ quality no fear. మూడవది love for love. not material. ఇదొక్కటే నిజమైన ఆధ్యాత్మ తత్త్వము. examination వచ్చిందని స్వామి నన్ను పాసు చేయించండి మంచి మార్కులు రావాలి అది భక్తి అవుతుందా. ఇది నిజమైన ప్రేమ కాదు. నిజమైన ప్రేమ యేమంటే తానే పాస్ చేస్తాడు. తానే మార్కులు ఇస్తాడు. బంగారు మన చేతిలో వుంటే ఏ నగలైనా చేయించుకోవచ్చు. బంగారు కోరుకోండి. అదే హిరణ్యాయనమః హిరణ్యాక్షమనమః అంతా హిరణ్యమే. హిరణ్యమంటే బంగారము. బంగారమంటే grace. God's Love. ఆ బంగారము మనం సంపాదించుకుంటే యేమి కావలసినా మనం చేసుకోవచ్చు. దాని కోసం ప్రయత్నము చేస్తే అన్నీ లభ్యమవుతాయి.

(త్రయీబృందావనంలో జనవరి 27వ తేదీ భగవాన్ శ్రీసత్యసాయిబాబావారి దివ్యబోధ)